# "వివాహం"

— కె. పి. వీరాస్వామి

"ఉత్తరం ఎక్కణ్ణుంచి రాధా?" స్నానం ముగించుక వస్తూ రంగనాథం మృదువుగా అడిగాడు.

సోఫాలో వెనక్కువాలి, ఉత్తరాన్ని చేత్తో నలుపుతూన్న రాధ కళ్లెత్తి చూచింది. "ఊ! బెంగుళూరునుండి డాక్టర్ సుశీల వ్రాసింది." నిర్లిప్తంగా వుందా సమాధానం.

"కులాసాయేనా మీడియరెస్టు ఫ్రెండు?"

"! ఆవిడగారు పెళ్ళిచేసుకొన్నారు!" రాధ కోపంగా ఉత్తరాన్ని టేబిల్ మీద పడేసింది.

"ఓహ్! శుభవార్త! హార్టీ విషెంగ్స్ వ్రాయి ఇద్దరి తరుపునా! ఇంతకు వరుడెవరనా్నవ్?" కుతూహలంగా అడిగాడు రంగనాథం.

"ఏమో! ఎవరికి తెలుసు? ఆ జాబు చదువుకోండి." రంగనాథం ముందుకు కవరునెట్టి, పక్క గదిలోకి వెళ్ళిపోయింది.

రంగనాథం చిన్నగా నవ్వుకొన్నాడు. ఈ ఆడవాళ్ళెప్పుడూ యింతే! ఒకరిమీద కోపం మరొకరిమీద ప్రదర్శిస్తారు. ఆ ఉత్తరాని అందుకొని చదవను మొదలెట్టాడు.

"డియర్ రాధా, జనవరి 1వ తేదీన, పదిగంటలకు సుముహూర్తంలో నేను రిజిష్టర్ మేరేజి చేసుకొన్నాను. ముందుగా వివరాలు నీకు తెలిస్తే, నువ్వసలు వివాహాన్ని అంగీకరించవనే భయంతో తెలియబరచలేదు. డాక్టర్ రంగనాథం, నువ్వు సాధ్యమైనంత త్వరగా వచ్చి మా దంపతులును దీవించి వెళ్ళవలసినదిగా మరీ మరీ కోరుతున్నాను. మనం కలుసుకొన్నప్పుడు అన్ని సంగతులు వివరంగా మాట్లాడుకొందాం.

సీ

డాక్టరు సుశీల.

రంగనాథం ఆశ్చర్యముతో మునిగిపోయాడు. రాధ, సుశీల. డియరెస్ట్ ఫ్రెండ్స్. అందులో ఇద్దరు కలసి చదువుకొన్నవాళ్ళు. సుశీలకు వరుణ సెలెక్టు చెయ్యాల్సిన బాధ్యత తనమీదే వుందంటూ కలలుకంటూండేది. అలాంటిది హఠాత్తుగా ఇలా చేసిందేమిటి సుశీల? మరి రాధకు కోపం వచ్చిందంటేరాదూ?

"రంగనాథం ఆఫీసుకు బయలుదేరుతూ రాధ కనిపించలేదు. రంగనాథం పక్కగదిలోకి వచ్చాడు. ఆలోచిస్తూ పడుకొనివుంది రాధ.

"రాధా!" మెల్లిగా పిలిచాడు రంగనాథం.

"వస్తున్నా" రాధ బయటికి వచ్చింది.

ఏమిటి రాధా అలా వున్నావు, ఆదుర్దాగా అడిగాడు రంగనాథం.

"ఊ! నా మనసేం బాగలేదు. ముందు బెంగుళూరు వెళ్ళి రావాలి......!" బొంగురుబోయిన కంఠస్వరాన్ని అణుచుకొంటూ భర్తవేపు చూచి ముగ్ధురాలయి పోయిందిరాధ.

"సుశీల దగ్గరికేనా!"

అవును!"

అయితే రేపు-వెళ్ళు! అని గబగబా వీధి గుమ్మంబయటికి వెళ్ళిపోయాడు.

మరునాడు సాయంత్రం ట్రెయిన్ వూపుకు, హాయిగా అందరూ నిద్రపోతున్నారు. ఆలోచనలు తలలో సుడులు తిరుగుతుండటం వల్ల రాధకు కళ్ళు మూతలుపడటం లేదు అలా ఆలోచిస్తూ రాధ, సుశీల చదివే రోజులు జ్ఞాపకం వచ్చింది ఒకేరూంలోవుండేవాళ్ళు ఒకేరకము భావాలు! ఒక్క తల్లి పిల్లలు కూడా అంత కలిసిమెలిసి వుండరేమో. ప్రతిఆదివారం బీచికి వెళ్ళే అలవాటువుండేది. అచ్చటి దృశ్యములనుచూచి ఎంతో ఆనందములో పొంగిపోయే వారు. భార్యభర్తల జంటలను, చిన్న పిల్లల గెంతులు చూచి ఆనందించేవారు వారు ఇద్దరు ఓరోజు బీచ్ లో కూర్చునివుండగా పెళ్ళిళ్ళని గురించి చర్చవచ్చింది ఇద్దరిమధ్యా!

మూంచి అందమైనవాడు. విశాలహృదయముగలవాడు, డబ్బున్నవాడూ, మంచి పెద్ద వుద్యోగము

[ తరువాయి 17వ పుటలో ]

(4వ పుట నుండి)

చేసే! అలాంటి మనిషిని పెళ్ళి చేసుకొంటాను నేను ...! లేకుంటే పెళ్ళి మానేస్తాను అంది రాధ

ఇవి మామూలుగా అందరూ కోరేవే! బోనీ నీగురించి కాస్త చెప్పరాదు? తను ఆత్రంగా అడిగిందిరాధ.

ఎలాఅయినా కమలది అదోరకమైన గుంభనస్వభావం తనలా గబుక్కున మనస్సులో ఉద్దేశ్యాలు మాటలలో చెప్పదు.

నా మనస్సుకునచ్చిన మనిషిని! సుశీల మెల్లగా చెప్పింది.

అంటే! ఉద్యోగమూ, హోదా, డబ్బు, చదువా.........

ఏవీలేకున్నా ఫర్వాలేదు? మంచి మనస్సు వుంటే అతగానే పెళ్ళాడతా! అంది సుశీల.

ఇక్ అబ్బ! పెళ్ళిళ్ళ గొడవలు ఇప్పుడెందుకు రాధ కాదన్న నువ్వు సెలెక్టు చెయ్యకుండా నాకు పెళ్ళవుతుందా? సుశీల గలగల నవ్వుతూ ఇసుక దులుపుకుంది లేచినిల్చుని!

ఇలా ఆలోచిస్తూంది. అంతలోనే రైలుస్టేషనులో ఆగింది. రాధ వులిక్కిపడి చూచింది బైటచూస్తే తెల్లవారుఝామున ఆరు కావస్తోంది ఒళ్ళంతా బడలికగావుంది ఆమెకు నేరుగా సుశీల ఇంటిదారిపట్టింది రాధ.

"ఓ.........రాధ! నువ్వా ఇలా చెప్పా పెట్టకుండా వచ్చేవేం? వైర్ ఇస్తే నేను స్టేషనుకు రాకపోయానా? రంగనాథం రాలేదా?" సుశీల ప్రశ్నల వర్షంతోబాటు ఆశ్చర్యంగాగాభరాగా పరుగెత్తుకవచ్చింది

"నయం నన్ను చూచి అసలు నేనెవరో గుర్తిస్తావోలేదే అనుకొన్నాను!" రాధ పొంగేకోపాన్ని అణుచుకున్న, ఆమె కంఠస్వరం దాన్ని దాచలేకపోయింది.

"ఉ! బాగా కోపంగా వున్నవన్న మాట! పోనీలె ముందు విశ్రాంతితీసుకో తరువాత మాట్లాడుకోవచ్చు......" అంటూ రాధ చేతిలో బ్యాగ్‌ను అందుకొని లోపలికి పిల్చుకొని పోయింది సుశీల రాధ మనస్సు ఒక్కసారిగా ప్రేమతో నిండిపోయింది సుశీల మనస్సులోను ఏలాంటి మార్పులేదు. తనను చూచి పసిపిల్లలా ఆనందిస్తోంది.

"అబ్బ రాత్రంతా నిద్రలేదు కదూ?"

"ఉ!"

అంతకంటే ఎక్కువేమి చెప్పలేకపోయింది రాధ. ఆమె కళ్ళు మాత్రం సుశీల భర్తకోసం గాలిస్తున్నాయి

"ఇదుగో రంగయ్యా! కాఫీ, టిఫినూ పట్టుకరా!" సుశీలవంటవాణ్ణి కాబోలు ఘట్టిగా కేకేసి రాధవేపు చూచింది.

రాధకు మండిపోతోంది. "ఇంతకూ మీవారు ఎక్కడ అని అడిగింది

"అవన్నీ తరువాత మాట్లాడుకోవచ్చాగానీ ముందా టిఫిన్ తీసుకో, చల్లారిపోతోంది" అని సుశీల టిఫిన్ ప్లేటును రాధ ముందర పెట్టింది పక్కగదిలోనించి గబగబా సుశీల వుండే రూములోకి వచ్చాడు.

"సారీసుశీలా! టిఫిన్ తీసుకోకుండా నాకోసం కనిపెట్టుక కూర్చున్నావు కదూ" అంటూలోపలికి ప్రవేశించాడు. గబక్కున మాట్లాడటం ఆపి సుశీల పక్కన యున్న స్త్రీని చూచి లోపలికి రాకుండా వెనిక్కి వెళ్ళబోయాడు ఆ యువకుడు రాధ తలెత్తి చూచింది. సన్నగా, పొడుగ్గా, ఎర్రగా, చాలా ఆకర్షణీయంగా వున్నాడను.

"ఫర్వాలేదురండి! ఆమె ఎవరో కాదు నేనెప్పుడూ చెపుతూంటానే... నా స్నేహితురాలు రాధ! ఇప్పుడే ఊరునుంచి వచ్చింది...... "సుశీల చెపుకుపోతోంది.

అంతలోనే ఆ యువకుడు నమస్తే

"వారే మావారు మిస్టర్ రఘు!" సుశీల, రాధవేపు తిరిగి భర్తను పరిచయంచేసింది.

నమస్తే.....చేతులు జోడించింది రాధ.

మిస్టర్ రఘు. తర్వాత అతని డిగ్రీ చెబుతుందేమో ననుకుంటున్న రాధ అంతలోనే రఘులే చేని ల్చుని...... నేనలా వెళ్ళివస్తాను సుశీలా అంటూ రాధ వేపు తిరిగి కొంచముపనివుంది. మరోలా అనుకోకండి అన్నాడు

నాకూ ఆపరేషన్ కేసొకట్టుంది పూట తప్పక వెళ్ళాలి విశ్రాంతితీసుకో ...నాకోసం కాచుక కూచోక భోజనం చెయ్యి రాధ అంటూ వెళ్ళిపోయింది సుశీల

మరునాడు ఉదయమునే రఘు టిఫిన్ తిని పేరేపనిమీద వూరికి వెళ్ళిపోయాడు

రాధ, సుశీల కుటిఫిన్ పట్టుకొ రంగయ్య. ఇద్దరు పూర్తి చేసారు. చెయ్యి తుడుచుకొని కిటికిదగ్గరకు వెళ్ళి తలుపులుతు ఆనుకొని నిల్చుని దూరాన్నవున్న శూన్యంలోకి చూస్తూ నిట్టూర్చిందిరాధ–

సృష్టివైచిత్రం అంటూ సృష్టిలో అంత వైచిత్రం కనిపించింది రాధ– అంటూ సుశీల నవ్వుతూ అడిగింది–

దొండ పండుకాకి ముక్కుకు పోవడం విచత్రం కాదూ? అలేగా రాధ సుశీలవేపు చూచి సంకోచిస్తూ ఆగింది–

# వివాహం

"లేదు అనుకోనుచెప్పు!" రాధ సుశీలపక్కన కూర్చుంది.

"చూడురాధ! రఘును వివాహం చేసుకోవడంలో చెయ్యరాని పొరపాటు చేసినాను జీవితంలో సరిదిద్దుకోలేనిపిచ్చి పని చేసానని నువ్వూ...నువ్వేమిటి? మా వివాహాన్ని చూచిన వారంతా అపోహపడున్నారు! కానీ నింపాదిగా ఆలోచిస్తే నామట్టుకునేనుపొందిన ఆత్మ సంతృప్తి ప్రపంచములో మరే జీవి పొందివుండదు. పొందదు కూడాను! సుశీల చెప్పకుపోతోంది. వింటోందిరాధ.

ఆరోజు హాస్పిటల్‌నుంచివచ్చి అలసటగా వుంటంవల్ల. అలా వరండాలో కూర్చుని వున్నాను. రఘు కంగారుగా పరిగెత్తుకవచ్చాడు. మొదటి సారిగా చూచింది. అప్పుడే.

మీరేనాండి డాక్టర్ సుశీలగారు? ప్లీజు! చాలా అర్జంటుకేసు రావాలి డాక్టరు! కాన్పుకేసు..." ఒగరుస్తాన్నడతను" అతనిలోని అమాయకత్వమూ చూస్తూవుంటే కాదనటానికి, ఒకక్షణం అలస్యం చెయ్యటానికికూడా మనస్కరించలేదు. బేగ్ చేతపుచ్చుకొన్నాడతను. ఓ నాలుగుఫర్లాంగులదూరంలో ఓ చిన్న పెంకిటిల్లోకి వెళ్ళాడు నిజంగా చాలా ప్రమాదమైన కేసు! కాన్పులో బిడ్డ చనిపోయింది. దేవుడు దయవల్ల తల్లిబ్రతికింది. చేతులుశుభ్రపరచుకొని గదిలోనుంచి ఇవతలికివస్తూ మీరుచాలా అదృష్టవంతులండీ... ఇంకే మీపర్వాలేదు. మీఆవిడకి! అన్నాను;

"చ ఆవిడ నా భార్యకాదండీ! అన్నాడు గతుక్కుమన్నాకుచెల్లెలేమోనని కొంచి అడిగాను

ఊహూ వాళ్ళెవరో నాకుతెలియదు అన్నాడు ముభావంగా విస్తుపోయాను.

ఒక్కసారినేను లోపలికివెళ్ళి చూచి వచ్చా? అన్నాడతను. కుతూహలంగా నాకేమిటో అంతా అయోమయంగా వుంది ఊఁ! అన్నాను అతను లోపలికి వెళ్ళి వచ్చే సరికి బయటవున్నాను. క్షమించండి అంటూ లోపల్నించివచ్చాడతదు. మీబేగ్ పట్టుకవచ్చి మిమ్మల్ని ఇంటిదగ్గర దిగపెడతాను పదండి... మీ కభ్యంతరము లేకపోతే! 'అన్నాడు.

రండి! అన్నాను.

దోవలో ఏమీ మాట్లాడలేదు ఇద్దరమూ

గేటు దగ్గరేవున్నారు రండి లోపలికి అన్నాను. వచ్చి కూర్చున్నాడు జేబులోంచి పదిరూపాయలనోటు తీసి ఇవ్వబోయాడు అక్కర్లేదులేండి... ఇంతకూ వాళ్ళెవరు అన్నాను.

ఎవరో నాకు తెలియదు. అలా దోవలోలవస్తూంటే పెద్దగా ఏడుస్తూ ఓ పెద్దావిడ వచ్చింది, వాళ్ళమ్మాయి ప్రాణాపాయస్థితిలో వుందనీ, మొగదిక్కు లేదన్నీ. ఎవరేనా డాక్టరును పిలుచుక రమ్మని వాపోయింది...నేను మీదగ్గరకువచ్చాను అంతే! నిర్లప్తంగా అన్నాడతను.

ఎందుకో అతనిగురించి తెలుకోవాలనిపించింది.

మీ పేరు?

రఘుపతి!

ఏం ఉద్యోగం చేస్తున్నారిక్కడ,

నేనా! ఏమీచేయటంలేదు. చిత్రాలను చిత్రించడం దానిద్వారావచ్చిన డబ్బును జీవనం గడుపుకోవడం అంతే.

ఏం చదువుకున్నారు,

నేను బి.ఎస్;సి, ప్యాంసయ్యాను.

మరి మీవాళ్ళు ఏవరులేరా అనిఅడిగాను?

నేను చిన్నతనంమునందే తండ్రిని పోగొట్టుకున్నాను. రెండు సంవత్సరాల క్రిందట నన్నువిడిచి మా అమ్మ వెళ్ళి పోయింది.

మీమనస్సు చాలా బాధపెట్టాను అనుకొంటాను.

లేదులేండి.

అపుడపుడు వీలుచూచుకొని వస్తూ వెళ్ళండి

మీకు సంకోచము లేకుంటే... తప్పకవస్తాను! అన్నాడు.

వస్తాను నమస్తే డాక్టర్...రెండు

చేతులు జోడించిగబగబా బయటికి వెళ్ళి పోయాడు రఘు,

చూడు రాధ! ఆ రోజు తరచూవస్తు వుండేవాడు రఘు ఓ రోజు సాయంకాలము ఆరుగంటలకు మా ఇంటికి వచ్చాడు. అతనినే సాథర్తగా పొందటానికి నా మనస్సు పదేపదే ఆలోచిస్తూంది ఆరోజునానిర్ణయాన్ని రఘుకు చెప్పినరోజు ఆతసిమాటలు తల్చుకొంటేఇప్పుడు నాకు ఆనందంవేస్తుంది,

డాక్టర్! కేవలం జాలీ సానుభూతులతోనే మీకు మీ జీవితంయొక్క సమస్య పరిష్కారించుకోకండి... నేను మీకెలాగూ తగినవాన్ని కాను మనదాంపత్యాన్ని గురించి లోకులు హేళన చేసి బాధపడి లాభంలేదు. అన్నాడు

పర్వాలేదు అందుకు దగ్గమనస్థయిర్యం నాకు వుంది! అన్నాను

ఆ చిత్తశుద్ధి ఆత్మస్థయిర్యం ఎందరిలో వుంటాయి చెప్ప రాధా? చెప్ప? అందుకనే వెంటనే వివాహం చేసుకొన్నాను.

చెప్పురాధా నేను చేసింది పిచ్చిపనా సుశీలబలంగా రాధను ఊపుతూ ఆవేశంగా అడుగుతోంది

రాధ తెప్పరిల్లింది. "లేదుసుశీలా! లేదు! నిజంగానే నీవుమంచిపని చేశావు! వివిధ రకాలుగా మీ దాంపత్యాన్ని గురించి అనుకొనే వాళ్ళు... చివరకు నేనుకూడ...తెలివితక్కువ గానే..." రాధ కళ్ళలోంచి తెల్లటి నీటిబిందువులు రాలాయి,